27.6.1997 శుక్రవారం 14 పేజీలు సంపుటి:69 సంచిక:26 విడిప్రతి రూ.2.00లు Phone: 32/354 Regd. No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

నిర్మల వక్కపొడి
మ్యానుఫ్యాక్చరింగ్ కంపెని - నెల్లూరు. A.P.
1 రూపాయి P.T. వక్కపొడి రుచి చూడండి
Phones STD 0861 - 23795, 23796, 24796

## దేవగౌడ గుప్పెట్లోని చంద్ర రహస్యమేమిటి?

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రహస్యాలు తన వద్ద వున్నాయని; మంచి సమయం చూసి వాటిని బయట పెడతానని మాజీ ప్రధాని దేవగౌడ చెప్పినట్లు పత్రికలలో వార్తలు రావడంతో హైదరాబాదులో కలకలం రేగింది. ప్రధాన మంత్రి స్థాయిలోని వ్యక్తి అటువంటి అభిప్రాయం వ్యక్తం చేస్తే అందులో చాలా సీరియస్‌నెస్ వున్నట్లే లెక్క. చిన్నా చితక వ్యక్తులు చేసే ఆరోపణల వలె ఆయన చేసే విమర్శలను నిర్లక్ష్యం చేయలేరు. అందువల్లె ఈ వార్తపై వేడివేడి చర్చ జరుగుతున్న దిప్పుడు రాజకీయ వర్గాలలో!

అంతకూ దేవగౌడ గుప్పెటలో వున్న ఆ దేవ రహస్యం ఏమిటి? అది అవినీతికి సంబంధించినదా? లేక లోపాయికారీ రాజకీయ లావాదేవీయా? మరేదైనా? కేవలం రాజకీయ మర్మమైతే

**బెంగుళూరులో నాలుగు వందల కోట్ల రియల్ ఎస్టేట్ భూములు కొన్నాడా ముఖ్యమంత్రి?**

చంద్రబాబు భయపడరు; దేవగౌడ భయపెట్టనూ లేడు. అది అవినీతి వ్యవహారమే అయి వుండాలి; అయితే అది ఏమిటి? దేవగౌడ నోరువిప్పి చెప్పినంత వరకు దాన్ని తెలుసుకోవడం మన తరం కాదు. అయినా మనసు వుండబట్టదు కదా? ఎవరికి తోచిన సంగతులు వారు వూహాగానాలు చేస్తున్నారు. వాటిలో ఒకటి – బెంగుళూరులో పెద్ద ఆస్తి కొనుగోలు!

చంద్రబాబు ఇటీవల బెంగుళూరు నగరంలో దాదాపు 400 కోట్ల విలువ చేసే రియల్ ఎస్టేట్ ఆస్తులు బినామీ పేర్లతో కొనుగోలు చేశాడని; వాటికి సంబంధించిన వివరాలు, పత్రాలు దేవగౌడ చేత చిక్కాయని ఒక వదంతి. ఈ నిధులు ఆయనకు విద్యుత్ ప్రాజెక్టుల మంజూరులో ముడుపులుగా

కొరవ 8 పేజీలో



సగటు పల్లెటూరి రైతు చందంగా నేలమీద కూర్చుని అన్నం తింటున్న టిఎంసి నేత మూపనార్; 25వ తేది నెల్లూరులో నేదురుమల్లి జనార్ధనరెడ్డి ఇంట దృశ్యమిది!



మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహావిష్కరణ సభలో – ఎస్. జనార్ధన రెడ్డి, ఎం. వెంకయ్య నాయుడు, చంద్రబాబు నాయుడు, మూపనార్, మాగుంట శ్రీనివాసులు రెడ్డి.

## ప్రజల మానసాలలో మాగుంట ఎప్పటికీ చిరంజీవి!

స్వర్గీయ మాగుంట సుబ్బరామ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం రంగరంగ వైభవంగా 25వ తేది దర్గామిట్టలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ కూడలిలో జరిగింది. వేనాటి చంద్రారెడ్డి అధ్యక్షతన గల విగ్రహావిష్కరణ కమిటీ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాకరంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. టౌన్‌లోని ప్రముఖ నాయకుల శిలావిగ్రహాలన్నింటికి విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేశారు. మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్రపటంతో కూడిన తోరణాలతో వివిధ కూడళ్లను అలంకరించారు. కాంగ్రెస్ పార్టీ

**విగ్రహావిష్కరణ ఉత్సవంలో ఘన నివాళి!**

పతాకాన్ని పోలిన విధంగా మూడు రంగులతో కూడిన ట్యూబులైట్లు సింధూర నర్సింగ్ హోం నుంచి ఎంబి బ్రదర్స్ వరకు మెయిన్ రోడ్డంతా వేశారు. కాని ఈ లైట్లకు పైభాగాన తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎగరేయడం విమర్శలకు దారితీసింది. కార్యక్రమానికి ముందు సినీ నేపధ్యగాయకుడు రామకృష్ణ పాటకచ్చేరి అవాన్ని కట్టిపడేసింది. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకయ్య నాయుడు సభకు అధ్యక్షత వహించారు. సుబ్బరామ రెడ్డి విగ్రహాన్ని

కొరవ 10 పేజీలో

## రైతు సమస్యల ప్రస్తావనే లేని రైతు సదస్సు!

నెల్లూరులో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కర్షక విజ్ఞాన వేదిక సదస్సు రైతులకు ఏ మాత్రం వుపయోగపడలేదు. బస్సులేసి, బలవంత పెట్టి అధికారులు, ఎమ్మెల్యేలు తరలించు కొచ్చిన జనాల్లో రైతుల శాతం తక్కువ; కూలి జనం అధికం. వచ్చిన జనాన్నయినా పద్ధతిగా సదస్సులో కూర్చోబెట్టి, భోజన సమయానికి ఆహార పొట్లాలిస్తే బాగుండేది. కాని ప్రాంగణంలో కాలుపెట్టగానే వారిని ఆహార పొట్లాల కోసం ఏర్పాటు చేసిన క్యూల లోనికి పంపారు. 60 వేల ఆహార పొట్లాలు తయారు చేశామని అధికారులు లెక్కలు చెప్పినా, అందులో నాలుగో వంతు కూడా లేని సదస్సులో పొట్లాల కోసం పోట్లాట జరిగింది. అదుపు చేయడానికి పోలీసులు లాఠీచార్జీ చేయాల్సి వచ్చింది. అధికారులు ముందుగా

**పోలీసు బలగంతో జనాన్ని ఖైదుచేసి, కదలకుండా ఆపి బలవంతంగా ఉపన్యాసాలు విన్పించారు!**

ప్రకటించినట్లుగా పులిహోరతో పాటు పెరుగన్నం అన్వలేదు. డైరీ మజ్జిగ,

# రిలయన్స్ బోనస్ షేర్- ఆపరేటర్స్ జూదం!

**షేర్‌కాలం**
**డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్**

రిలయన్స్ కంపెనీ బోనస్ ప్రకటన సమయానికి కొద్ది గంటల ముందు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజిలో జరిగిన వ్యవహారాలు భారతీయ షేర్ మార్కెట్ దుస్థితిని ప్రతిబింబించాయి. నిమిష నిమిషానికి ఒక్కొక్క వదంతిని వ్యాప్తి చేసి మొత్తం లావాదేవీలను భ్రష్టుపట్టించారు. షేర్ హోల్డర్లలో భీతావహ పరిస్థితి సృష్టించారు. అంబాని రిలయన్స్ కంపెనీ యాజమాన్యం నుంచి తప్పుకొని, కొడుకులకు అప్పచెప్తున్నట్లు ప్రకటించబోతున్నారని ఒక వదంతి; బోనస్ షేర్ ఇవ్వడం లేదని ఒక వదంతి; వీటితో ఒక దశలో కొన్ని కోట్ల రిలయన్స్ షేర్లు డిస్ట్రెస్ సేల్‌కు వచ్చేశాయి. ఒకే ఒక షేర్ హోల్డరు 25 లక్షల షేర్లు అమ్మకానికి పెట్టారు. కంప్యూటర్‌లో బయింగ్ కమాండ్ ఎంటర్ కానంతగా రద్దీ ఏర్పడి జామ్ అయిపోయాయి. మధ్యాహ్నం 3 గంటలకు బోనస్ షేర్ ప్రకటన వెలువడడంతో డిస్ట్రెస్ సేల్ చేసిన వారు హతాశులై పోయారు. ఈ ఒక్కరోజు ఎన్ఎస్ఇలో 3 వేల కోట్ల టర్నోవర్ జరిగితే - అందులో రిలయన్స్ టర్నోవర్ 1580 కోట్లు. షేర్ ధర 350కి పడిపోయి 388కి ఎగబ్రాకి అందర్నీ గందరగోళంలో ముంచింది.

ఇదంతా మార్కెట్ ఆపరేటర్ల

కొరవ 8 పేజీలో

# సిమెంట్ రంగంలో నిజంగానే రారాజు ప్రియ సిమెంట్!

రాష్ట్రంలోని సిమెంట్ అమ్మకాలలో ప్రియ సిమెంట్ ప్రథమ స్థానం సంపాదించింది. రిటైల్ అమ్మకాలలో ఈ ఘనత సాధించారు వారు. ఉత్పాదక సామర్థ్యం వినియోగంలో కూడా ప్రి సిమెంట్ ఫ్యాక్టరీకే ఫస్ట్ ప్లేస్. దాని ఉత్పాదక సామర్థ్యం సంవత్సరానికి ఆరు లక్షల టన్నులైతే - ఈ ఏడాది 7 లక్షలా 68 వేల టన్నులు ఉత్పత్తి చేశారు. 129 శాతం ఉత్పాదకత వినియోగం సాధించిన ఫ్యాక్టరీ రాష్ట్రంలో మరొకటి లేదు.

**రిటైల్ అమ్మకాలలో, ఉత్పాదకత వినియోగంలో రాష్ట్రంలో ఫస్ట్ ప్లేస్ సాధించారు; ఈ ప్రగతి ఇట్నే కొనసాగితే షేర్ ధర రెట్టింపు కావడం ఖాయం!**

ఈ వేకువ విరిసిన మల్లెమొగ్గ – ఎవరి కెరుక నిన్న పడిన మూగబాధ – అని ఒక కవి వాక్యం వుంది. ప్రియ సిమెంట్స్ విషయంలో అక్షర సత్యం అది. పరిశ్రమల నిర్వహణలో ఎన్ని కష్టనష్టాలు, బాధలు, ఇబ్బందులు, సమస్యలు, సంక్లిష్ట పరిస్థితులు వుంటాయో – వాటన్నింటినీ అనుభవించింది ఈ పరిశ్రమ. 1986 ఆగస్టు 15 తేది ఫ్యాక్టరీ ప్రారంభమైనప్పుడు సిమెంట్ రంగానికి గడ్డుకాలం. కరెంట్ కోత తీవ్రం; మార్కెట్‌లో మాంద్యం; ఇతర ఫ్యాక్టరీలలో సిమెంట్ స్టాక్‌తో నిండిపోయిన గోడౌన్లు; తత్ఫలితంగా నష్టాల ఊబిలో కూరుకు పోయింది. 1991 నాటికి పెట్టిన పెట్టుబడి సమస్తం తుడిచి పెట్టుక పోయింది. బిఐఎఫ్ఆర్ రంగ ప్రవేశం చేసింది. అయితే పరిశ్రమ నిర్వాహకులలో మాత్రం ఆత్మవిశ్వాసం క్షీణించ లేదు. బిఐఎఫ్ఆర్‌తో పోరాడి, పరిశ్రమను తిరిగి పునరుద్ధరించేందుకు అనుమతి సంపాదించారు. ఐడిబిఐ అందుకు సహకరించింది. అనాటికి నష్టాల మొత్తం 37 కోట్లా 51 లక్షలు. అప్పటి నుంచి అది నిజంగా పోరాటమే; నిర్వాహకులు, కార్మికులు కలిసి రోజుకు 18 గంటలు పనిచేసి గాడి తప్పిన బండిని తిరిగి పట్టాల మీదకు ఎక్కించారు. రెండేళ్లలో (1993) నష్టాలు ఆగి, లాభాల పరంపర ప్రారంభమైంది. మరి రెండేళ్లకి మొత్తం 37 కోట్ల నష్టం పూడిపోయింది. ఈ ఒక్క ఏడాదిలోనే (1997) 37 కోట్లా 33 లక్షల లాభం వచ్చింది. బిఐఎఫ్ఆర్ కబంధ హస్తాలలోకి వెళ్లి ఇంత త్వరగా ఆ ఊబి నుంచి బయటపడిన పరిశ్రమ దేశంలోనే లేదనడం అతిశయోక్తి కాదు.

విశిష్టమైన, విశేషమైన ఈ విజయానికి కారణం – ఫ్యాక్టరీని సక్రమంగా నడపడమే. గత మూడు సంవత్సరాల నుంచి కూడా ఉత్పాదక సామర్థ్యానికి మించే సిమెంట్ తయారు చేస్తున్నారు వీరు. ఈ యేడాది ఆ శాతం - 129; మొత్తం 190 కోట్ల విలువైన 7 లక్షలా 68 వేల టన్నుల సిమెంట్ ఉత్పత్తి చేశారు. మార్కెటింగ్‌లో ఆధునిక మెళకువలు పాటించి రిటైల్ అమ్మకాలు విస్తృతం చేశారు. గోడౌన్లో తయారైన సిమెంట్ స్టాక్ వుండడమన్న ప్రశ్నే ఉదయించడం లేదు. మినిమం ఇన్వెంటరీ టైంలో రవాణా అయిపోతున్నది. నిజానికి 96-97 సంవత్సరంలో సిమెంట్ ధరలు తగ్గి, విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. ఫలితంగా అన్ని ఇతర కంపెనీలూ లాభాలు కోల్పోయాయి. శ్రద్ధ, పట్టుదల, చిత్తశుద్ధితో పనిచేయ బట్టి ప్రియ సిమెంట్ ఒక్కటే లాభాలు పెంచుకో గల్గింది.

పరిశ్రమ పచ్చగా కళకళలాడే పరిస్థితి వచ్చింది కాబట్టి – ఇంత కాలం నిగ్రహం చూపి, కష్టాలలో ఓపిక ప్రదర్శించిన షేర్ హోల్డర్లకు కృతజ్ఞతగా 18 శాతం డివిడెండ్ చెల్లించ బోతున్నామని కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ శ్రీ ఎన్. సునీల్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. 25 తేది సాయంత్రం హైదరాబాద్‌లోని హోటల్ వైస్రాయ్‌లో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించా రాయన. నష్టాల ఊబి నుంచి లాభాల పడవలోకి కంపెనీ ప్రయాణానికి సహకరించిన

కొరవ 8 పేజీలో

Estd: 1991 Ph: 328977

## Dr. C.V. Raman Junior College

(Recognised by Govt. of A.P.) SARASWATHI NAGAR, NELLORE - 3.

### EAMCET - '97 TOP RANKERS

**MEDICAL**



K. Leela Krishna
H.T.No: 2517244
Rank: 126



Vishnu Priya
H.T.No: 2519236
Rank: 284

**ENGINEERING**



P. Sri Lakshmi
H.T.No: 1505103
Rank: 219



R. Raja Rajeswari
H.T.No: 1503166
Rank: 257



K. Somasekhar Reddy
H.T.No: 1501221
Rank: 647

పై విద్యార్థులందరూ మా యొక్క ఇంటర్‌మీడియట్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లోని వారే. రెండవ సంవత్సరం ఇంటర్‌మీడియట్‌తో పాటుగా ఎంసెట్ కోచింగ్ తీసుకొని తొలి ప్రయత్నంలోనే వీరు ఈ ర్యాంకులు సాధించడం నిజంగా మాకు గర్వకారణం.

ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన తొలి ప్రయత్నంలోనే, అందులోను ఎంసెట్ మోడల్ మార్చిన తొలి సంవత్సరమే యింతటి మంచి ఫలితాల్ని మా కందించిన విద్యార్థులకు, వారికి తగు శిక్షణ నిచ్చిన మా సిబ్బందికి యివే మా శుభాభినందనలు.

వీరికే కాక, **EAMCET-'97** లో ర్యాంకులు సాధించిన మా యితర విద్యార్థులందరికీ కూడా మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ (ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం) తరగతులు ప్రారంభమైనవి.


అడ్మిషన్‌లకు నేరుగా ఆఫీసులో సంప్రదించవలెను.

JOIN IN C.V. RAMAN FOR A *True* ACADEMIC ENVIRONMENT

# హోటల్ శివప్రియ ఏ.సి.

పొగతోట సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్లు: 327111, 327112, 327113, 327114






25.6.1997 తేది

9వ

వార్షికోత్సవ

శుభసందర్భంలో

ఆహ్లాదకరమైన వాతావరణం, అన్నింటికి అందుబాటులో, టౌన్‌కు సెంటర్లో,
అన్ని వసతులు కల్గిన మా 'శివప్రియ' మీ సేవకై పునరంకితమయ్యింది.
నెల్లూరులో మరే హోటల్‌లోను లేని ఇండోర్ కార్ పార్కింగ్ సౌకర్యం అదనపు ఆకర్షణ.
శుచి, శుభ్రత, సర్వీసు శివప్రియ సహజ సేవలే కదా !



## రండి, ఆతిధ్యం స్వీకరించండి

24 గంటలూ వేడినీటి సదుపాయము
ప్రతి రూముకు స్టార్ టి.వి. కనెక్షన్
లిఫ్ట్ సౌకర్యము



వ్యవస్థాపకులు
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి

మేనేజింగ్ పార్టనర్
చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి

# కస్తూరి బరువులో ప్లస్ టు ఏమిటి?

"నేనెప్పుడూ ఒకే బరువు ఉంటాను. పెరగను, తరగను. సినిమాలలో ఏ హీరోయినా నన్ను ఎత్తుకొనే సన్నివేశాలలో కష్టపడ కూడదు కదా?" అంది కస్తూరి. సరే.. మీ బరువు ఎంత?" అని అడిగితే ఆమె "55+2 కిలోలు," అంది. "అదేమిటి – ప్లస్ రెండు?" అని అడక్కుండా ఉండలేక పోయాను. "ఆ ప్లస్ రెండు - అనేది నా మెదడు బరువు. పది మంది యువతులకు వుండే మస్తిష్కం నా ఒక్కదానికే వుంది," అంది నవ్వుతూ. "మెదడు బరువుకూ - తెలివి తేటలకూ ఉన్న సంబంధమేమిటి?" అని అడగాలనుకునే లోపు కస్తూరి తుర్రు మంది.

### నగ్మా కథ

మీరు నమ్ముతారో లేదో. మానాన్న గారు నిర్మించే చిత్రాలలో నటించే అవకాశం నాకు లేదు. ఆయన చాలా పట్టుదల గల మనిషి. ఆయన కూతుర్నయిన నాకు ఇంకా ఎంత పట్టుదల ఉండాలి చెప్పండి అంటూ నగ్మా ఈ విధంగా వివరించింది: "నేను బి.కామ్ ముగించి, మా బిజినెస్ వ్యవహారాలు చూసుకుంటున్నప్పుడు నన్ను ఒక కంట కనిపెడుతూండేవారు నాన్న. సినిమా నటన వైపు నా మనసు తిరుగుతుందేమోనని ఎంతో జాగ్రత్త పడేవారు. మా నాన్న నన్ను నటిని చేయరు. కాని, ఇతరులు నాకా ఆఫర్ చేస్తే, నేనెలా వదులుకుంటాను? నేను సినిమా నటిగా ప్రవేశించ కూడదని నాన్న ఎన్ని కట్టుదిట్టాలు చేశారో? వాటన్నిటినీ అధిగమించి నటి నయ్యాను. ఆ సంగతి నాన్నకు ఆలస్యంగా తెలిసింది. కొన్నాళ్లు నాతో మాట్లాడలేదు. నటిగా నాకు కాస్త పేరొచ్చిన తర్వాత నాతో మాట్లాడ నారంభించారేగాని, తన చిత్రాలలోకి నన్ను తీసుకోలేదు. తీసుకోలేదనే బాధ ఇప్పుడు నాకు లేదు. ఇతరుల చిత్రాలతో నేను యమబిజీ అయిపోయాను కదా? అదే మా తండ్రి కూతుళ్ల పట్టుదల విషయం," అంది నగ్మా.



రాశి చిత్రంలో అజీత్, రంభ

## విదేశాలలో పాటతీసిన నిర్మాతకు పరాభవం!

విదేశంలో అతి వ్యయ ప్రయాసలకోర్చి నాయికా నాయకులపై ఒక పాట చిత్రీకరించుక వచ్చిన దర్శక నిర్మాతలు ఆ చిత్రం విడుదలవగానే ప్రేక్షకులు ఆ పాటకు ఎంతగా ముగ్ధులవుతారో స్వయంగా చూడదలచి, ఒక ఊళ్లో థియేటర్‌కు వెళ్లారు. సినిమా ప్రారంభమైంది. ఆఖరికి ఆ పాటవచ్చేసింది కూడా. అప్పుడే ప్రేక్షకుల్లో కొందరు సిగరెట్లు కాల్చుకోవ డానికి బయటకు వెళ్తున్నారు. దర్శక, నిర్మాతలు గుడ్లు తేలవేశారు. ఒకరి ముఖాలొకరు చూసుకొన్నారు. ఇంతలో వాళ్ల ఎదుట సీటులోంచి ఒక యువకుడు అప్పుడే లేచి పోబోతూంటే," ఈ పాట చూడకుండా పోతారేమిటి? చాలా కష్టపడి తీయడం జరిగింది. కూర్చోండి సార్!" అన్నాడు నిర్మాత. "సరేలేవయ్యా మహా చెప్పొచ్చావ్! విదేశాలలో తీస్తేనేం, విశాఖపట్నంలో తీస్తే ఏం? అంతా ఒకటే. సిగరెట్ కాల్చుకోడానికి నాకిదే విరామం," అంటూ చక్కా బయలుదేరాడు. దర్శక, నిర్మాతలు పాలిపోయిన ముఖాలతో మళ్లీ పరస్పరం చూసుకున్నారు.

### తమిళ నటుని చేతిలో తెలుగువాచకం

తమిళ నటుడు, దర్శకుడు మణివణ్ణన్ చేతిలో "45 రోజులలో తెలుగు భాష" అనే పుస్తకం కనిపించింది. "ఇదేమిటి?" అంది కోవై సరళ. "నేను నటించిన చాలా చిత్రాలు తెలుగులో డబ్ అయ్యాయి. ఏ తెలుగు నిర్మాత అయినా నన్ను స్ట్రెయిట్ తెలుగు పిక్చర్‌కు బుక్ చేయడానికి వస్తాడేమో అని నేర్చుకుంటున్నా," అన్నాడు మణివణ్ణన్.

■

ఆహా! దర్శకులకు ఎంతటి గౌరవం?

## 'నేను చెప్పినట్టు వింటాడనే వాడ్ని డైరక్టర్‌గా పెట్టా!'

తన ఆశయాలకు, అభిరుచికి తగినట్లు ఒక సంగీత ప్రధాన చిత్రాన్ని నిర్మించాలని సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్‌కు ఎంతో కాలంగా కోరిక వుంది. మణిరత్నం, భారతీరాజా, శంకర్ వంటి వారెవరి చేతనైనా డైరెక్షన్ చేయిస్తాడేమో అనుకున్నారు చాలా మంది. "నా మిత్రుడు కదీర్ లోగడ కొన్ని చిత్రాలు డైరెక్ట్ చేశాడు కదా? పైగా, నేను చెప్పినట్లు వింటాడు. అందుకే వాడ్ని డైరెక్టర్‌గా నియమించాను. మొత్తం మీద నా దృష్టి అంతా సంగీతం విషయంలోనే. సొంత చిత్రానికి ఏవైనా కొత్త ప్రయోగాలు చేయాలి కదా?" అన్నాడు రెహమాన్.

### సినిమా ట్రెండ్

చాలా కాలానికి అలనాటి జానపద చిత్రాల నాయకుడు కాంతారావు కనిపిస్తే," ఇప్పుడు సినిమా ట్రెండ్ ఎలా ఉందంటారు?" అని అడిగాను, ఆయన లేని నవ్వు తెచ్చుకొని," పచ్చకామెర్ల వాడికి లోక మంతా పచ్చగా కనబడుతుంది. అవసరానికి మించిన వ్యయంతో సినిమాలు తీయడం ఇప్పటి ఫ్యాషన్. ప్రేయసీ ప్రియులు ఏకాంతంగా సమావేశమయ్యే సన్నివేశంలో ఇది వరకు వాళ్లిద్దరే వుండే వారు ఇప్పుడు లలలా అంటూ వారి చుట్టూ ఎందరో యువతీ యువకులు గెంతు తుంటారు. అప్పటికిగాని ప్రేయసీ ప్రియులకు 'మూడ్' రాదేమో! సరే... ఇక ఫైట్లు... కథ ఏ భాషలోంచో అరువు తెచ్చుకున్నది. హడావుడిగా రీళ్లు చుట్టేయడం; బాగా ఆడకపోతే నటీ నటులతో ఊరూరా తిరగడం. అంత మాత్రాన కలెక్షన్‌లు పెరిగితే సంతోషమే. కొత్తగా టెలివిజన్‌లో సినిమాల పబ్లిసిటీ బాగా చోటు చేసుకుంటున్నాయి. అన్నీ ఇంత పెరిగినా ఆదాయం మాత్రం అంతంత మాత్రమే," అన్నారు కాంతారావు.

**మద్రాసు సినిమా వార్తలు**

### సుస్మితాసేన్ పెరుగుదల

"నేను ఈ సినిమా ఫీల్డులోకి ప్రవేశించి ఏడాది పైగా అయింది," అంది విశ్వ సుందరి సుస్మితాసేన్. "వెరీ గుడ్! మీ ఎదుగుదల గురించి చెప్పండి," అంటే, "మొదట్లో 5 అడుగుల 7 1/4 అంగుళాలు ఉండేదాన్ని. ఇప్పుడు 5 అడుగుల 8 అంగుళాలకు ఎదిగాను. అంటే, హీరో నాగార్జున హైట్‌కు సమానంగా అన్నమాట, " అంది సుస్మితా నవ్వుతూ. "అన్నట్లు ఒక విషయం మిమ్మల్ని అడగకుండా ఉండలేక పోతున్నా. మీకు, నాగార్జునకూ ఏదో లంకె వుందని ఇది వరకు కొందరు అనుకునేవారు. ఇప్పుడు టాబుకు నాగార్జునతో లంకె పెట్టారే?" అని అడిగితే సుస్మిత చిరు దరహాసం చేస్తూ," అదే నాగార్జున స్పెషాలిటీ! ఆయన పక్కన ఎవరైనా నటిస్తే చాలు - వెంటనే ఏదో ఒక సంబంధం అంటగట్టేస్తారు!" అంది.

### ఆటోడ్రైవర్ రోజా

"ఇండిపెండెన్స్‌డే" చిత్రంలో రోజా ఆటోరిక్షా డ్రైవర్‌గా నటిస్తోందట. సాయికుమార్ కూడా అదే వేషమే. "మనకు స్వతంత్రం వచ్చి 50 ఏళ్లయ్యింది కదా? సందర్భానికి తగినటువంటి కథ. నాలుగు సాంగ్‌లు, నాలుగు ఫైట్‌ల బాపతు చిత్రం కాదు. నేను సినిమాలో చాలా భాగం ఇలా ఖాకీ యూనిఫామ్‌లో కనిపిస్తాను," అంది రోజా.




**శుభాకాంక్షలు**

నెల్లూరు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన **శ్రీమతి పందిళ్ళపల్లి అరుణమ్మ గారికి** హృదయ పూర్వక శుభాకాంక్షలు. వారి నియామకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు **శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి గారికి,** నెల్లూరు పార్లమెంటు సభ్యురాలు **శ్రీమతి పనబాక లక్ష్మి గారికి** మా హృదయపూర్వక కృతజ్ఞతలు



కె. సురేష్‌బాబు, న్యూలక్ష్మి సిల్వర్ ప్యాలెస్, మండపాల వీధి, నెల్లూరు, Ph: 324904 pp

# రత్నం కోచింగ్ సెంటర్

14/46-ఎ, హరనాథపురం, నెల్లూరు-3.
ఫోన్స్ : 325473, 321314, 321818, 321328.

## జయకేతనం ...... విజయకేతనం ......

## 1997 ఎంసెట్‌లో "రత్నం కోచింగ్ సెంటర్"

ఉన్నత ఫలితాలతో మరోసారి తన ప్రత్యేకతను నిలబెట్టుకొంది.

M.B.B.S. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన మా ప్రియతమ విద్యార్థులు

**State 14th Rank**



**V. Sudheer**
H.No. 2519036

**State 15th Rank**



**P. Sreedhar**
H.No. 2516053

**State 16th Rank**



**B.L. Narasimha Rao**
H.No. 2514041

**Rank: 65**
H.No. 2515055
G.V. CHANDRAKANTH

1995 ఎంసెట్‌లో 4వ ర్యాంకు
సాధించిన మా పూర్వ విద్యార్థిని
పి.టి. కోమల
హెచ్.నెం. 930114.

**Rank: 96**
H.No. 2521062
N. SATISH REDDY

**1st BATCH**
24-7-97 నుండి
స్పెషల్ ఇంటెన్సివ్
మెరిట్ బ్యాచ్
98 ఎంసెట్ వరకు

**1998**
ఎంసెట్ లాంగ్ టర్మ్
కోచింగ్ క్లాసులు

**2nd BATCH**
7-9-97 నుండి
లాంగ్ టర్మ్ బ్యాచ్
98 ఎంసెట్ వరకు

గమనిక : 1997 ఎంసెట్‌లో 2000లోపు, ర్యాంకులు వచ్చిన వారికి హాస్టల్, మెస్ వసతితో ఉచిత శిక్షణ ఇవ్వబడును.

**మిగిలిన ఫలితాలు తరువాత ప్రకటించగలము.**

రత్నం జూనియర్ కళాశాలలో 1997-98 వ విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుచున్నవి. చేరదలచినవారు వెంటనే సంప్రదించగలరు.